అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
బుధవారం 13, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :238 | పేజీలు :05

చిరస్మరణీయుడు కాళోజీ..

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాకవి వర్ధంతి
- బీఆర్ఎస్ కార్యాలయంలో వినయ్ భాస్కర్ నివాళి

02

ఏసీబీ వలలో ఆర్ఐ ..

- రూ.15 వేల లంచం తీసుకుంటూ పట్టుబడిన షాకీర్ ఖాన్
- నిర్మల్ జిల్లాలో ఘటన

04



పొలిటికల్ హీట్..

- కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్
- తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం
- అగ్గిరాజేసిన ఫార్ములా ఈ రేస్, అమృత్ టెండర్ల వ్యవహారం
- కేటీఆర్‌పై కేసు, విచారణకు గవర్నర్ అనుమతి కోరిన ప్రభుత్వం
- అమృత్ టెండర్లపై కేంద్రానికి కేటీఆర్ ఫిర్యాదు
- అగ్గిరేపుతున్న ఫోన్ ట్యాపింగ్.. లగిచర్ల ఘటన
- మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అరెస్ట్..
- పట్నం నివాసంలో భార్యాపిల్లలను పరామర్శించిన కేటీఆర్
- ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు జాగ్రత్తగా ఉండాలని సూచన
- అధికారులపై దాడిచేస్తే చూస్తూ ఊరుకోబోమంటూ సీఎం, డిప్యూటీ సీఎం వార్నింగ్
- బీఆర్ఎస్ నేతలు జైలుకెళ్లక తప్పదని మంత్రి కోమటిరెడ్డి హాట్ కామెంట్స్..

02

తెలంగాణలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఫార్ములా ఈ రేస్, అమృత్ టెండర్లు, ఫోన్ ట్యాపింగ్, వికారాబాద్ కలెక్టర్‌పై దాడి ఘటనతో ఒక్కసారిగా రాష్ట్రంలో అగ్గి రాజుకుంది. బీఆర్ఎస్ లక్ష్యంగా కాంగ్రెస్ విరుచుకు పడుతుండగా, ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు గులాబీ పార్టీ ప్రయత్నిస్తోంది. దీనికి మరింత ఆజ్యం పోసినట్లుగా ఇవాళ కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయడం కలకలం రేపుతోంది. రాష్ట్రంలో ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు జాగ్రత్తగా వ్యవహరించాలని కేటీఆర్ సూచించగా.. అధికారులను ఇబ్బందిపెడితే చూస్తూ ఊరుకోమని, కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘాటుగా హెచ్చరించడం గమనార్హం. ఈక్రమంలోనే ఫోన్ ట్యాపింగ్‌లో ఉన్నవాళ్లు జైలు ఊసలు లెక్క పెట్టాల్సిందేనని మంత్రి కోమటిరెడ్డి హెచ్చరించడం గమనార్హం. మొత్తంగా తెలంగాణలో వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలు తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి.

—అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

ఓవర్ లోడ్‌తో

ప్రమాదాలు

మితిమీరిన వేగంతోనూ యాక్సిడెంట్స్

అధిక లోడ్, వేగం నియంత్రించాలి

04

ఓవర్ లోడ్ ను అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. పరిమితికి మించి అధిక లోడుతో వాహనాలు తిరుగుతుండటం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయనే నిర్ధారణకు వచ్చారు. ఓవర్ లోడ్ తో పాటు వేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతున్నట్లు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఓవర్ లోడ్, వేగం నియంత్రణపై సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బొగ్గు, ఇసుక రవాణా చేస్తున్న లారీలు పరిమితికి మించి అధిక లోడుతో తిరుగుతుండటం, ఫలితంగా ప్రమాదాలు సంభవిస్తుండటం, రహదారులు దెబ్బతింటుండటం, నియంత్రించాల్సిన అధికారులు తమ స్వప్రయోజనాల కోసం ఓవర్ లోడ్ పై చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటంపై కొద్దిరోజుల నుంచి 'అక్షరదర్బార్' పత్రికలో వరుస కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే. దీంతో జిల్లాలో పరిమితికి మించి బొగ్గు, ఇసుక లారీలు ఓవర్ లోడ్ తో నడుస్తుండటంపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో బుధవారం భూపాలపల్లిలోని ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశమై కీలక ఆదేశాలు జారీ చేశారు. – అక్షరదర్బార్, భూపాలపల్లి

- రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో కలెక్టర్ రాహుల్ శర్మ క్లాస్
- 14 ప్రమాదకర బ్లాక్ స్పాట్స్ గుర్తించామని వెల్లడి
- రద్దీ ప్రాంతాల్లో రహదారి భద్రత ఏర్పాట్లకు ఆదేశాలు
- జిల్లా సరిహద్దుల్లో స్పీడ్ గన్స్ : ఎస్పీ కిరణ్ ఖరే
- పరిమితికి మించి ఇసుక లోడు చేయవద్దని స్పష్టం
- 'అక్షరదర్బార్' వరుస కథనాలు నేపథ్యంలో కీలక నిర్ణయాలు

రవాణాశాఖ అధికారి..

వసూళ్ల బాగోతం..

- ఇసుక మాఫియాతో కుమ్మక్కు
- పరిమితికి మించి ఇసుకలోడుతో లారీలు..
- మామూళ్లు తీసుకుంటూ వదిలేస్తున్న వైనం..
- అక్షర దర్బార్ రేపటి సంచికలో పూర్తి వివరాలు

ఫర్ డే..

రూ.8 లక్షల ఇన్కమ్!

- ఓవర్ లోడ్ పై మిగిలించుకుంటున్న కంపెనీ
- ప్రశ్నిస్తే సీల్డ్ కవర్లతో కవరింగ్
- వ్యవస్థనే శాసిస్తున్న వైనం
- కలెక్టర్ ఆదేశాలకు లెక్కలేదన్నట్లుగా వ్యవహారం
- మాకు మిగిలేది దుమ్మే అంటున్న మండల ప్రజలు

03

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం తాడిచర్ల ఓపెన్ కాస్టులో పారిశ్రామిక కంపెనీ, లారీ అసోసియేషన్ కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులంతా సిండికేట్ అవుతున్నారు. ఐదేళ్లుగా బొగ్గును వెలికితీసి జెన్కో కు తరలించే ప్రాసెస్ లో సదరు ప్రైవేట్ కంపెనీ కోట్లు సంపాదించుకుంటూ ముందుకుసాగుతున్నది .

– అక్షర దర్బార్, కాటారం

బుధవారం
13.11.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక



పొలిటికల్ హీట్..!

కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

- తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం
- అగ్గిరాజేసిన ఫార్ములా ఈ రేస్, అమృత్ టెండర్ల వ్యవహారం
- కేటీఆర్‌పై కేసు, విచారణకు గవర్నర్ అనుమతి కోరిన ప్రభుత్వం
- అమృత్ టెండర్లపై కేంద్రానికి కేటీఆర్ ఫిర్యాదు
- అగ్గిరేపుతున్న ఫోన్ ట్యాపింగ్.. లగచర్ల ఘటన
- మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అరెస్ట్..
- పట్నం నివాసంలో భార్యాపిల్లలను పరామర్శించిన కేటీఆర్
- ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు జాగ్రత్తగా ఉండాలని సూచన
- అధికారులపై దాడిచేస్తే చూస్తూ ఊరుకోబోమంటూ సీఎం, డిప్యూటీ సీఎం వార్నింగ్
- బీఆర్ఎస్ నేతలు జైలుకెళ్లక తప్పదని మంత్రి కోమటిరెడ్డి హాట్ కామెంట్స్..

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : తెలంగాణలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఫార్ములా ఈ–రేస్, అమృత్ టెండర్లు, ఫోన్ ట్యాపింగ్, వికారాబాద్ కలెక్టర్‌పై దాడి ఘటనతో ఒక్కసారిగా రాష్ట్రంలో అగ్గి రాజుకుంది. బీఆర్ఎస్ లక్ష్యంగా కాంగ్రెస్ విరుచుకుపడుతుండగా, ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు గులాబీ పార్టీ ప్రయత్నిస్తోంది. దీనికి మరింత ఆజ్యం పోసినట్లుగా ఇవాళ కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయడం కలకలం రేపుతోంది. కేటీఆర్ పట్నం ఇంటికి వెళ్లి భార్యా పిల్లలను పరామర్శించగా, మొన్న లగచర్ల గ్రామస్తుల దాడిలో గాయపడిన కొడంగల్ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ స్పెషలాఫీసర్ వెంకట్‌రెడ్డిని ఎల్బీనగర్‌లోని నివాసంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు పరామర్శి ంచారు. రాష్ట్రంలో ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు జాగ్రత్తగా వ్యవహరించాలని కేటీఆర్ సూచించగా.. అధికారులను ఇబ్బందిపెడితే చూస్తూ ఊరుకోమని, కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘాటుగా హెచ్చరించడం గమనార్హం. ఈక్రమంలోనే ఫోన్ ట్యాపింగ్‌లో ఉన్నవాళ్లు జైలు ఊసలు లెక్క పెట్టాల్సిందేనని మంత్రి కోమటిరెడ్డి హెచ్చరించడం గమనార్హం. మొత్తంగా తెలంగాణలో వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలు తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి.

ఆరోపణలు.. ప్రత్యారోపణలు..

ఫార్ములా ఈ కార్ల రేసు వ్యవహారంలో విదేశీ కంపెనీకి రూ. 55 కోట్లు ఎలాంటి అనుమతులు లేకుండా చెల్లించారన్న దానిపై ఏసీబీ దర్యాప్తు ప్రారంభించడం, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు, విచారణకు ప్రభుత్వం గవర్నర్ అనుమతి కోరడం సంచలనం సృష్టించింది. దీనికి ప్రతిగా మాజీ మంత్రి కేటీఆర్ అమృత్ వ్యవహారంలో భారీ ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపణలు చేశారు. అంతేకాక కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిని కలిసి ఫిర్యాదు చేశారు. అమృత్ టెండర్లలో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని కోరారు. ఈఆరోపణలను పలువురు రాష్ట్ర మంత్రులు తిప్పి కొట్టారు. కేటీఆర్ కేసుల నుంచి తప్పించుకునేలా కేంద్ర పెద్దల కాళ్ళు పట్టుకోవడానికి ఢిల్లీ వెళ్లారంటూ మంత్రులు ధ్వజమెత్తారు. అమృత్ టెండర్లలో కేటీఆర్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని ముఖ్యమంత్రి రేవంత్ ఖండించారు.

సీఎం రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్..

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఉద్దేశించి.. కీలక కామెంట్లు చేశారు. లగచర్ల ఘటనపై స్పందించిన రేవంత్ రెడ్డి.. కలెక్టర్ మీద దాడిని తీవ్రంగా ఖండించారు. దాడి వెనుక ఎంతటి వారున్నా ఊచలు లెక్కపెట్టాల్సిందేనని హెచ్చరించా రు. మరోవైపు.. ఈ- కార్ రేసింగ్ స్కాం నుంచి తప్పించుకు నేందుకే కేటీఆర్ ఢిల్లీ వచ్చారని.. గవర్నర్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే కేటీఆర్ మీద యాక్షన్ తీసుకుంటామని రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు.

పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్..

మరోవైపు సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌లో కలెక్టర్‌పై దాడి ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఫార్మా సంస్థకు అవసరమైన భూముల కోసం ప్రజాభిప్రాయ సేకరణకు లగచర్లకు వెళ్లిన కలెక్టర్, ప్రత్యేక అధికారులపై జరిగిన దాడి ప్రకంపనలు సృష్టించింది. దాడి వెనుక బీఆర్ఎస్ హస్తం ఉందని, ముందుస్తు పథకం ప్రకారమే అధికారులపై దాడి జరిగిందని అధికార పార్టీ ఆరోపణలు చేస్తోంది. ముఖ్యమంత్రి వైఫల్యం వల్లే గ్రామస్తులు దాడిచేశారంటూ బీఆర్ఎస్ ఎదురు దాడికి దిగింది. ఈక్రమంలోనే ఈ మొత్తం అంశం రాజకీయరంగు పులుముకుంది. దాడికి సూత్రదారిగా భావిస్తున్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు పట్నం నరేందర్ రెడ్డిని ఇవాళ హైదరాబాద్‌లో పోలీసులు అరెస్టు చేయడం మరింత ఉద్రిక్తతకు దారితీసింది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నరేందర్ రెడ్డి నివాసానికి వెళ్లి భార్యాపిల్లలను పరామర్శించారు. ఈసందర్భంగా మాట్లాడిన ఆయన అధికార కాంగ్రెస్, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని ఐఏఎస్ ఐపీఎస్ ఆఫీసర్లు జాగ్రత్తగా ఉండాలని, ఏపీలో ఏం జరుగుతుందో చూస్తున్నామని హెచ్చరించారు.

బిగుస్తున్న ఉచ్చు

రాష్ట్రాన్ని కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పోలీసు అధికారులకే పరిమితం అవుతుందని అనుకున్నారు. కానీ ఈ వ్యవహారంతో సంబంధాలు ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకూ నోటీసులు జారీ అవడం ప్రకంపనలు రేపుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మునుగోడు ఉప ఎన్నిక టైమ్‌లో గత బీఆర్ ఎస్ సర్కార్ విపరీతంగా ఫోన్ ట్యాపింగ్‌పై ఆధారపడిందని ఆరోపణలు వస్తున్నాయి. అందుకే ఆ జిల్లా నేతల చుట్టూ ఉచ్చు బిగుస్తోందని తెలుస్తోంది. ఇప్పటికే నల్గొండ జిల్లా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు నోటీసులు జారీ కాగా, తాజాగా మరో నలుగురు మాజీ ఎమ్మెల్యేలనూ విచారణకు పిలిచినట్లు సమాచారం. వీరిలో ఇద్దరు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన వారు కాగా, మరో ఇద్దరు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నేతలు. చిరుమర్తి లింగయ్యను ఈనెల 11న విచారణకు రావాలని పోలీసులు నోటీసులు ఇవ్వగా.. ఈనెల 14వ తేదీన వస్తానని ఆయన సమాధానమిచ్చారు. ఈక్రమంలోనే రేపు విచారణకు హాజరవుతారా..లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

ఊచలు లెక్కించాల్సిందే
: కోమటిరెడ్డి

కొడంగల్ నియోజకవర్గంలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్‌పై దాడి చేయడం అమానుషమని, దాడి చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హెచ్చరించారు. దాడికి ప్రోత్సహించిన బీఆర్ఎస్ నాయకులను, పాల్గొన్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. అధికారం కోల్పోవడంతో ప్రెస్టేషన్లో బీఆర్ఎస్ నేతలు ఇలాంటి దాడులకు ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డా రు. ఫోన్ ట్యాపింగ్‌లో ఉన్నవాళ్లు జైలు ఊసలు లెక్క పెట్టాల్సిందేనని హెచ్చరించారు. వారు ఎక్కడ దాక్కున్నా రప్పించి జైలుకు పంపిస్తామన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు చేయవచ్చు కానీ కలెక్టర్‌పై దాడులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని ఆయన హితవుపలికారు.

చిరస్మరణీయుడు కాళోజీ..

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాకవి వర్ధంతి
- బీఆర్ఎస్ కార్యాలయంలో వినయ్ భాస్కర్ నివాళి

అక్షరదర్బార్, హన్మకొండ: ప్రజాకవి కాళోజీ నారాయణరావు తెలంగాణ అస్తిత్వాన్ని, సాహిత్య సాంస్కృతిక చరిత్రను ప్రపంచానికి చాటేందుకు తన కలాన్ని, గళాన్ని మొత్తంగా తన జీవితాన్ని అర్పించారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కొనియాడారు. ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈనెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హన్మకొండలో కాళోజీ నారాయణరావు కళాక్షేత్రాన్ని ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. నక్కలగుట్ట ప్రధాన రహదారిలో ఉన్న కాళోజీ నారాయణరావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ధిక్కార స్వరం .. దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం కాళోజీ నారాయణరావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా కవి కాళోజీ సేవలను స్మరించుకున్నారు. తుదిశ్వాస వరకు సమాజ శ్రేయస్సు కోసం తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు.

కాళోజీ నారాయణరావు విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే నాయిని

ఫర్ డే.. రూ.8లక్షలు..!

ఓవర్ లోడ్ పై మిగిలించుకుంటున్న కంపెనీ

- ప్రశ్నిస్తే సీల్డ్ కవర్లతో కవరింగ్
- వ్యవస్థనే శాసిస్తున్న వైనం
- కలెక్టర్ ఆదేశాలకు లెక్కలేదన్నట్లుగా వ్యవహారం
- మాకు మిగిలేది దుమ్మే అంటున్న మండల ప్రజలు

అక్షర దర్బార్, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం తాడిచర్ల ఓపెన్ కాస్టులో పారిశ్రామిక కంపెనీ, లారీ అసోసియేషన్ కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులంతా సిండికేట్ అవుతున్నారు. నల్ల బంగారాన్ని నింపుకున్న మెండుగా ఉండే మల్హర్ మండలాన్ని నాశనం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. నల్ల బంగారాన్ని ఇచ్చే మల్హర్ మండలాన్ని డెవలప్ చేయాల్సింది ఉండగా కనీస కృతజ్ఞత భావాన్ని మర్చి కుయుక్తులు పన్నుతున్నారు. ఇదేంటని ప్రశ్నించే వ్యవస్థను మేనేజ్ చేసుకుంటూ ఓపెన్ ఛాలెంజ్ విసురుతున్నారు. ఐదేళ్లుగా బొగ్గును వెలికితీసి జెన్కో కు తరలించే ప్రాసెస్ లో సదరు ప్రైవేట్ కంపెనీ కోట్లు సంపాదించుకుంటూ ముందుకుసాగుతున్నది .ఇంతలా శాసిస్తున్న సదరు ప్రైవేట్ కంపెనీ ధన దాష్టీకాని ముందు చివరికి మాకు మిగిలేది ధూళి,దుమ్మేనా అంటూ మల్హర్ మండల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

- రోజుకి రూ.8లక్షల ఇన్కమ్

తాడిచర్ల ఓపెన్ కాస్ట్ నుండి బొగ్గు తీసే క్రమంలో ఫర్ డే రూ.8లక్షల ఇన్కమ్ను సంబంధిత కంపెనీ యాజమాన్యం మిగిలించుకుంటున్నట్లుగా లెక్కలు చెబుతున్నాయి. బొగ్గుని వెలికి తీసి తరలించేక్రమంలో సదరు కంపెనీ ఓవర్ లోడ్ దందాను ఎంచుకోగా ఓవర్ లోడ్ పై రోజుకి లక్షల్లో సొమ్ముచేసుకుంటున్నట్లు తెలుస్తోంది. డైలీ ఓపెన్ కాస్ట్ నుండి 7300 టన్నుల బొగ్గుని j డైలీ తరలించాల్సింది ఉంటుంది. ఇందుకుగాను 220 లారీలు అవసరమవుతుండగా అలా పంపిస్తే మాకేం ఉంటుందని అందరూ కుమ్మక్కయ్యారు. 220 లారీలకు గానూ కేవల 130 లారీల్లోనే బొగ్గుని ఓవర్ లోడ్ తో తరలిస్తూ మిగతా 90 లారీల లోడింగ్ డబ్బులని మిగిలించుకుంటున్నారు. ఈ లెక్క ప్రకారం 90 లారీలకు గాను రూ.2వేలతో బంకర్ లోడింగ్ ఛార్జీ చొప్పున లెక్క వేసుకుంటే ఒక లక్షా ఎనభైవేల రూపాయలు లోడింగ్ మీదనే మిగులుతున్నాయి. అలాగే లారీ పాసింగ్ ప్రకారం బొగ్గుని తరలిస్తే ఒక్క టన్నుకి రూ.350 చొప్పున చెల్లించాల్సి ఉంటుండగా అవేం తమకు వద్దని సదరు ప్రైవేట్ కంపెనీ ఓవర్ లోడ్ మార్గాన్ని ఎంచుకోవడం గమనార్హం. ఈ క్రమంలో ఓవర్ లోడ్తో వెళ్తున్న లారీలకు రూ.265 రేటుని మాత్రమే చెల్లిస్తుండగా ఒక్కో టన్నుకు రూ.85 మిగులుతున్నది. దీంతో 7300 టన్నులకు గాను రూ.6లక్షల ఇరవై వేల ఐదు వందలు కేవలం ఒక్కరోజులోనే మిగిలించుకుంటున్నారు. అంటే ఒక్క రోజుకే రూ.8 లక్షల ఇన్కమ్ బొగ్గు ఓవర్ లోడ్పై సదరు ప్రైవేట్ కంపెనీ సంపాధించుకున్నట్లు లెక్కలు నిరూపిస్తున్నాయి. ఇలా గత ఐదేళ్ల నుండీ ఏపాటి బొగ్గు దందా జరిగిందో ఊహకే వదిలేయచ్చు అంటూ పలువురు అభిప్రాయ పడుతున్నారు.

- సీల్డ్ కవర్లతో కవరింగ్

తాడిచర్ల లో ఓవర్ లోడ్ బొగ్గు బాగోతాన్ని ప్రశ్నించే వ్యవస్థను సదరు ప్రైవేట్ కంపెనీ నెలనెలా సీల్డ్ కవర్లతో కవరింగ్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.సంబంధిత అధికారుల్లో కొందరు ఉన్నత,కింది స్థాయి అధికారులకో రేట్,కొందరి అధికార,ప్రతిపక్ష లీడర్ల కో రేట్ ,మీడియాలో కొందరి జిల్లా,మండల స్థాయి ప్రతినిధులకో రేట్ కట్టిస్తూ సదరు ప్రైవేట్ కంపెనీ రాజ్యమేలుతున్నది.ఎంతటి నిజాయితీ కల్గిన ఆఫీసరైనా సరే వారికో రేట్ ఉంటుందని ఆ సీల్డ్ కవర్లకు లొంగాల్సిందేనని అక్కడి జనాలు చర్చించుకుంటున్నారు. కొన్ని నెలల క్రితం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఓవర్ లోడ్ బాగోతంపై సీరియస్ అవ్వడంతో కొన్ని రోజులపాటు పాసింగ్ లోడ్తోనే బొగ్గు లారీలు వెళ్లాయి.ఆ తర్వాత ఏమయ్యిందో ఏమో కాని యథావిధిగానే బొగ్గు లారీలు ఓవర్ లోడ్ తో వెళ్తుండడం పట్ల పలు రకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కలెక్టర్ కు తెలియకుండానే ఓవర్ లోడ్ బొగ్గు దందా నడపిస్తున్నట్లు వాదనలు వినిపస్తున్నాయి.కలెక్టర్ ఆదేశాలనే బేఖాతరు చేసే విధంగా వ్యవస్థను నడిపిస్తున్న ప్రైవేట్ కంపెనీ తీరుపై సర్వత్రా చర్చనీయాంశకంగా మారుతున్నది.

వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న మహేందర్ రెడ్డి

పకడ్బందీగా గ్రూప్-3

టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి

అక్షరదర్బార్, హన్మకొండ: రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 17, 18 తేదీల్లో చేపట్టే గ్రూప్–3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్–3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పీ ప్రావీణ్య వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. పరీక్ష ఏర్పాట్లను చైర్మన్‌కు వివరించారు.

పట్టాలు తప్పిన గూడ్స్ రైలు..

39 రైళ్ల రద్దు.. 53 దారి మళ్లింపు

అక్షరదర్బార్, పెద్దపల్లి: ఐరన్ కాయిల్స్ లోడుతో వెళుతున్న గూడ్స్ రైలు రాఘవాపూర్ వద్ద పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో 11 బోగీలు అదుప్పి బోల్తా పడ్డాయి. పట్టాలపైనే 11 వ్యాగన్లు పడిపోయాయి. ఈ ఘటనలో మూడు రైల్వే లైన్లు ధ్వంసమయ్యాయి. అప్రమత్తమైన అధికారులు రామగుండం, మంచిర్యాల రైల్వేస్టేషన్లో సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్‌లను నిలిపివేశారు. రైలు ఇంజన్ వైపు ఉన్న ఎనిమిది వ్యాగన్లను అధికారులు రామగుండంకు తరలించారు. గూడ్స్ రైలు నిజామాబాద్ నుంచి ఘజియాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పునరుద్ధరణకు 24 గంటల సమయం పడుతుందని అధికారులు తెలిపారు. దీంతో దక్షిణ మధ్య రైల్వే అధికారులు న్యూఢిల్లీ–చెన్నై మధ్య 39 రైళ్లను రద్దుచేయగా, 53 ట్రైన్లను దారిమళ్లించారు.

కార్తీక దీపోత్సవ వేడుకలకు రండి..

మంత్రి కొండా సురేఖకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆహ్వానం

అక్షరదర్బార్, వరంగల్: పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి బుధవారం అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖను రాంనగర్‌లోని నివాసంలో కలిశారు. నవంబర్ 15న కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని పాలకుర్తి సోమేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవ వేడుకలకు రావాలని మంత్రి సురేఖను కోరారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మంత్రి సురేఖతో చర్చించారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని మంత్రి సురేఖ హామీ ఇచ్చారు.

పట్నంకు రిమాండ్..

అధికారులపై దాడి కేసులో కీలక పరిణామం

చర్లపల్లి జైలుకు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి

అక్షరదర్బార్, హైదరాబాద్: లగచర్లలో కలెక్టర్, అధికారులపై దాడి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి కొడంగల్ కోర్టు రిమాండ్ విధించింది. ఈమేరకు 14 రోజుల రిమాండ్ విధించగా బుధవారం సాయంత్రం పోలీసులు పటిష్ట బందోబస్తు నడుమ చర్లపల్లి జైలుకు తరలించారు. ఈ క్రమంలో కొడంగల్ కోర్టు వద్ద తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. నరేందర్ రెడ్డిని తరలిస్తున్న కారును బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

కలం యోధుడు కాళోజీ..

ప్రజాకవికి సీఎం రేవంత్, కేసీఆర్, బండి సంజయ్ నివాళి

అక్షరదర్బార్, హైదరాబాద్ : ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. 'నిజాం నిరంకుశత్వానికి, దొరల దమననీతికి వ్యతిరేకంగా కలంఎత్తిన యోధుడు కాళోజీ.., పుట్టుక నీది – చావు నీది బతుకంతా దేశానిది... అని స్ఫూర్తి నింపిన మహనీయుడు' అని కాళోజీ సేవలను సీఎం రేవంత్ కొనియాడారు. అదేవిధంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాళోజీకి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు ఇద్దరు నేతలు ఎక్స్ వేదిక ద్వారా పోస్ట్ పెట్టారు. కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సైతం కాళోజీ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించారు. 'పుట్టుక నీది, చావు నీది...తుకంతా దేశానిది అనేంత గొప్పగా జీవించిన చైతన్య శీలి.. హక్కులకోసం, తెలంగాణ భాష, సంస్కృతుల కోసం నియంత నిజాంకు వ్యతిరేకంగా ఉద్యమించిన చలన శీలి... తెలంగాణ గొంతుకై నినదించిన ధీశాలి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు'.. అంటూ ఆయన్ను స్మరించుకున్నారు.

నివాళులర్పిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ, హాజరైన ప్రభుత్వ అధికారులు

ఓవర్ లోడ్‌తో ప్రమాదాలు

- మితిమీరిన వేగంతోనూ యాక్సిడెంట్స్
- అధిక లోడ్, వేగం నియంత్రించాలి
- రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ క్లాస్
- 14 ప్రమాదకర బ్లాక్ స్పాట్స్ గుర్తించామని వెల్లడి
- రద్దీ ప్రాంతాల్లో రహదారి భద్రత ఏర్పాట్లకు ఆదేశాలు
- జిల్లా సరిహద్దుల్లో స్పీడ్ గన్స్.. ఎస్పీ కిరణ్ ఖరే
- పరిమితికి మించి ఇసుక లోడు చేయవద్దని స్పష్టం

- 'అక్షరదర్బార్' వరుస కథనాలు నేపథ్యంలో కీలక నిర్ణయాలు

అక్షరదర్బార్, భూపాలపల్లి : ఓవర్ లోడ్ ను అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. పరిమితికి మించి అధిక లోడుతో వాహనాలు తిరుగుతుండటం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయనే నిర్ధారణకు వచ్చారు. ఓవర్ లోడ్ తో పాటు వేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతున్నట్లు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఓవర్ లోడ్, వేగం నియంత్రణపై సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బొగ్గు, ఇసుక రవాణా చేస్తున్న లారీలు పరిమితికి మించి అధిక లోడుతో తిరుగుతుండటం, ఫలితంగా ప్రమాదాలు సంభవిస్తుండటం, రహదారులు దెబ్బతింటుండటం, నియంత్రించాల్సిన అధికారులు తమ స్వప్రయోజనాల కోసం ఓవర్ లోడ్ పై చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటంపై కొద్దిరోజుల నుంచి 'అక్షరదర్బార్' పత్రికలో వరుస కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే. దీంతో జిల్లాలో పరిమితికి మించి బొగ్గు, ఇసుక లారీలు ఓవర్ లోడ్ తో నడుస్తుండటంపై తీవ్ర చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో బుధవారం భూపాలపల్లి లోని ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశమై కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలీస్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, పీఆర్, రవాణా, వైద్య, మున్సిపల్, ఆర్టీసీ, సింగరేణి తదితర అధికారులతో ఆయన జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2022 నుంచి 2024 వరకు జరిగిన రహదారి ప్రమాదాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు జరుగుతున్న 14 ప్రమాదకరమైన బ్లాక్ స్పాట్స్ గుర్తించామని అన్నారు. గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు నివారణకు పోలీస్, రవాణా, ఆర్ అండ్ బీ అధికారులు పరిశీలించి తగురక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రమాదాలకు గురయ్యే ప్రధాన ప్రాంతాలైన స్కూల్ జోన్స్, రహదారి మలుపులు, జనసంచార రద్దీ ప్రాంతాల్లో రహదారి భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

- ట్రాఫిక్ సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్స్

వాహనాలు మితిమీరిన వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, నిరంతరం తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. సింగరేణి, కేటీపీపీ, ఇసుక రవాణా చేయు వాహనాలు అధిక లోడు, వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాలను కాపాడటం మన బాధ్యతని, రోడ్డు భద్రత, నిబంధనలు, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించొచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి రహదారి భద్రతా చర్యలకు సహకరించడంతో వేగ నియంత్రణ చర్యలు పాటించాలని సూచించారు. రహదారుల ప్రక్కన పెరిగిన చెట్లు, కొమ్మలు వల్ల రహదారి కనిపించక ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉందని చెట్లు, కొమ్మలు తొలగించాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాదాలలో గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం అందించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అత్యవసర సేవల ఫోన్ నంబర్లకు కాల్ చేసే విధంగా 108, 100 నంబర్లు సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు నియంత్రణ చేయాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. వాహనాలు రహదారుల వెంబడి పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓవర్ లోడ్ వల్ల రహదారులు దెబ్బతినడమే కాకుండా ప్రమాదాలు జరుగుతున్నాయని అలాంటి వారికి జరిమానా విధించాలని సూచించారు. రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ట మైన చర్యలు చేపట్టాలని అన్నారు.

- 723 రోడ్డు ప్రమాదాలు

జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో కాటారం, భూపాలపల్లి డివిజన్లలో ఇప్పటి వరకు 17 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ లో శిక్షలు పడినట్లు తెలిపారు. వాహనాల వేగ నియంత్రణకు జిల్లా సరిహద్దుల్లో స్పీడ్ గన్స్ ఏర్పాటు ద్వారా పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 2022 నుండి 2024 వరకు 723 రహదారి ప్రమాదాలు జరిగాయని వాటిలో 234 మంది ప్రాణాలు కోల్పోయారని, కొంత మందికి గాయాలైనట్లు తెలిపారు. తప్పుడు నంబర్లు వినియోగించే వాహనాలను, నంబర్లు లేని వాహనాలను సీజ్ చేసి పోలీస్ కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. టీజీఎండీసీ అధికారులు పరిమితికి మించి ఇసుక లోడ్ చేయకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జాతీయ రహదారులు, పోలీస్, రవాణా అధికారులు బ్లాక్ స్పాట్స్ తనిఖీ చేసి రక్షణ చర్యలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గుంతలు గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని అన్నారు. రహదారుల మధ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఫ్లెక్సీలను తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ ఈఈ వెంకటేశ్వర్లు, జాతీయ రహదారుల ఈఈ మనోహర్, ఆర్టీఓ సంధాని, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి ఇసుకలోడుతో లారీలు, రవాణా శాఖలోని ఓ అధికారి వసూళ్ల బాగోతంపై వివరాలు రేపటి సంచికలో...

ఏసీబీ వలలో ఆర్ఐ..

- రూ.15 వేల లంచం తీసుకుంటూ పట్టుబడిన షాకీర్ ఖాన్
- నిర్మల్ జిల్లాలో ఘటన

అక్షరదర్బార్, నిర్మల్: నిర్మల్ మున్సిపాలిటీలో ఇంచార్జ్ ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న షాకీర్ ఖాన్ రూ.15 వేలు లంచం తీసుకుంటూ బుధవారం ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న చందుల భరత్‌ను ఉద్యోగం రెగ్యులర్ కోసం డబ్బులు చెల్లించాలని వేధిస్తున్నాడు. గత రెండు నెలలుగా లంచం కోసం డిమాండ్ చేస్తున్నాడు. మొదట రూ.20 వేలు డిమాండ్ చేయగా రూ.15 వేలు ఇచ్చేందుకు అంగీకరించాడు. ఈ క్రమంలోనే భరత్ ఏసీబీని ఆశ్రయించగా ఇవాళ లంచం ఇస్తుండగా వలపన్ని పట్టుకున్నారు.

పట్టుబడిన ఆర్ ఐ షాకీర్ ఖాన్

నోటీసులివ్వాల్సిందే..

- కూల్చివేతకు 15 రోజుల ముందు యజమానికి తెలపాలి
- బుల్డోజర్ చర్యలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

అక్షరదర్బార్, ఢిల్లీ: బుల్డోజర్ చర్యలపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ సుప్రీంకోర్టు బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. కూల్చివేతకు 15 రోజుల ముందు భవన యజమానికి నోటీసులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ విషయంలో మార్గదర్శకాలు పాటించాల్సిందేనని పేర్కొంది. రిజిస్టర్ పోస్టులో నోటీసులు పంపడంతోపాటు నిర్మాణం వెలుపల నోటీసులు అంటించాలని తెలిపింది. ఆ నిర్మాణాన్ని ఎందుకు కూల్చేస్తున్నదీ స్పష్టమైన కారణం తెలపాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొంది. కూల్చివేతను వీడియో తీయాలని ఆదేశించింది. ఆదేశాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. రాజ్యాంగ పరిరక్షణకు పౌర హక్కుల పరిరక్షణ చాలా అవసరమని పేర్కొన్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం.. ఏకపక్ష చర్యలు వ్యతిరేకంగా చట్ట నియమాలు తప్పనిసరని, చట్టపరమైన ప్రక్రియ అటువంటి చర్యను క్షమించదని స్పష్టంచేసింది.

మాట్లాడుతున్న మార్నేని రవీందర్ రావు

కొలువుదీరిన పాలక వర్గం..

ఘనంగా వర్ధన్నపేట ఏఎంసీ ప్రమాణ స్వీకారోత్సవం

అక్షరదర్బార్, వర్ధన్నపేట : వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, మామిడాల యశస్వినిరెడ్డితో పాటు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు హాజరయ్యారు. అనంతరం చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డితోపాటు డైరెక్టర్లను అభినందించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు.

క్షుద్రపూజలపై భయం వద్దు

***శాస్త్రీయపరమైన ఆలోచనలతో ఉండాలి**
***కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

అక్షర దర్బార్,కాటారం : కాటారం సబ్ డివిజన్ పరిధిలో ఇటీవల క్షుద్రపూజల ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అలాంటి మూఢ నమ్మకాలని ప్రజలు నమ్మొద్దని కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్రెడ్డి సూచించారు.కాటారం సబ్ డివిజన్లోని ఆయా గ్రామాల్లో ఇటీవల మూడు కూడళ్లలో రాత్రివేళ సమయాన ముగ్గులు వేసి పసుపు కుంకుమలు కలిపిన అన్నంముద్దలు,నల్లకోడి,ఎదుకోడి కోడిగుడ్లు,నిమ్మకాయలతో వండిన మాంసం లాంటివి పెడుతూ అమాయక ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని డీఎస్పీ వెల్లడించారు.ఈ నేపథ్యంలో అలాంటి చర్యలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.క్షుద్రపూజల పేరుతో అనారోగ్యం బారిన పడిన ప్రజలను మోసపూరిత మాటలతో నమ్మించి డబ్బులు గుంజుతున్నారని అలాంటి వ్యక్తులను నమ్మి మోసపోవద్దని డీఎస్పీ కోరారు. క్షుద్రపూజలు చేసిన వ్యక్తులను ప్రోత్సహించే వ్యక్తులపైనా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఇటీవల మహదేవపూర్ మండలంలో క్షుద్రపూజలు జరిగిన ఘటనలకు సంబంధించి వ్యక్తులను గుర్తించామని వారిపై కేసులు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు. ప్రజలు శాస్త్రీయమైన ఆలోచనలతో దృఢంగా ఉండాలని డీఎస్పీ సూచించారు.

నార్త్ నాందేడ్ కాంగ్రెస్ అబ్జర్వర్ గా సోద రామకృష్ణ

అక్షర దర్బార్, పరకాల: ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ రాజేష్ లీలోథియా సోద రామకృష్ణ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో నార్త్ నాందేడ్ అబ్జర్వర్ గా నియమించారు. నార్త్ నాందేడ్ లో ఎస్సీ కమ్యూనిటీలో ఎక్కువ ఓట్లు సాధించేందుకు రామకృష్ణను నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. సోద రామకృష్ణ వాల్మీకి ఆల్ ఇండియా యూత్ అధ్యక్షుడుగా, ఆల్ ఇండియా సఫాయి మజ్దూర్ ట్రేడ్ యూనియన్ తెలంగాణ కార్యదర్శిగా, వరంగల్ ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ అర్బన్ అధ్యక్షుడుగా కొనసాగిన, అదేవిధంగా కబడి అసోసియేషన్ చైర్మన్, హాకీ అసోసియేషన్ లో కొనసాగుతూ పలు పదవులలో కొనసాగుతూ ప్రజా సేవ చేస్తున్న పరకాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సోద రామకృష్ణకు ఈ పదవి రావడం పట్ల పరకాల పట్టణ కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు.

ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

అక్షర దర్బార్, పరకాల : మాదారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో బుధవారం రోజు సంఘం అధ్యక్షుడు నల్లెల లింగమూర్తి పులిగిల్ల గ్రామానికి చెందిన మహమ్మద్ చోటీమాకు ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును అందించడం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ పిఎసిఎస్ మాదారం సంఘంలో స్వల్ప కాలిక వ్యవసాయ రుణం పొందిన మహమ్మద్ జైనోద్దీన్ ప్రమాదవశాత్తు మృతిచెందగా అతని కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ అందించినట్లు చైర్మన్ తెలిపారు. రుణం పొందిన సభ్యులందరికీ ఇన్సూరెన్స్ వర్తిస్తుందని సంఘంలో రుణం పొందిన ప్రతి సభ్యుడు తప్పకుండా ఇన్సూరెన్స్ చేసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి రాజేందర్, సిబ్బంది నవీన్, మహేందర్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీలో 'బాలాజీ' విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ రెడ్డి

అక్షర దర్బార్ నర్సంపేట: అంతర్జాతీయ కరాటే పోటీలో బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిభను చాటి పతకాలను సాధించారు.24వ ఎఫ్ ఎస్ కే ఏ వరల్డ్ కప్ కరాటే ఛాంపియన్ షిప్ హన్షిహుస్సేన్ ఇస్మాయిల్ వారి ఆధ్వర్యంలో గోవా లో నిర్వహించిన కరాటే పోటీల్లో వివిధ విభాగాలలో బాలాజీ టెక్నో స్కూల్ కి చెందిన 5 గురు విద్యార్థులు పాల్గొని 4 బంగారు పథకాలు,2 వెండి పథకాలు, 1 కాంస్య పథకం సాధించారని ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ కరాటే పోటీలకు గాను వివిధ దేశాల నుంచి ఇండియా ,సౌత్ ఆఫ్రికా ,ఖజకిస్తాన్ ,పోర్చుగల్ ,యు. ఎస్. ఏ ,కెనడా ,నేపాల్ దేశాల నుంచి విద్యార్థులందరూ పాల్గొన్నారని తెలిపారు ఈ మెడల్స్ సాధించిన విద్యార్థులను మరియు శిక్షణ ఇచ్చిన కోచ్ రచ్చ భావానిచంద్ ను బాలాజీ విద్యాసంస్థల అధినేత చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి ,సెక్రటరీ రాజేశ్వర్ రెడ్డి , ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి బాలాజీ విద్యార్థుల అధినేత డాక్టర్ .రాజేంద్ర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో ముందుండాలని వివరిస్తూ ముఖ్యముగా కరాటే అనేది ప్రతి ఒక రికిఆత్మరక్షణకు తోడ్పడుతుందని సూచించారు.



కాళోజీకి ప్రభుత్వ విప్ నివాళి

అక్షర దర్బార్, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కాళోజీ నారాయణ రావు వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ వాడుక భాషలో రచనలు చేసే సాహిత్య రంగంలో విశేష కృషి చేశారని కొనియాడారు.

బిట్స్ లో విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

అక్షర దర్బార్, మహాదేవపూర్ : ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక బుధవారం నిర్వహించారు. మండల అధ్యక్షునిగా బెల్లంపల్లి సురేష్, ఉపాధ్యక్షుడిగా కొయ్యల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా లింగాల నిఖిల్, కార్యదర్శిగా తుడిచెర్ల బాలమల్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మంద కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ వర్గీకరణ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలస్యంగా వ్యవహరిస్తుందని వర్గీకరణ చేయకపోతే రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి సురేష్
మండల అధ్యక్షుడు

శ్రీనివాస్ ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

మృతుల కుటుంబాలను ఎర్రబెల్లి పరామర్శ..

అక్షర దర్బార్,తొర్రూరు/ పెద్దవంగర : పెద్ద వంగర మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామ శివారులో మంగళవారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న ప్రమాదంలో గంట్లకుంట గ్రామానికి చెందిన జాటోత్ వెంకన్న (54), జాటోత్ శాంతమ్మ (72) అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం వారి స్వగృహానికి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న దయాకర్ రావు

సీనియర్ జర్నలిస్టు దూలం శ్రీనివాస్ కు పరామర్శ..

అక్షర దర్బార్, తొర్రూరు: మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు దూలం శ్రీనివాస్ గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. అనంతరం శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.